ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 18-04-2026 సంపుటి : 1 సంచిక :301 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## సమయం ఆసన్నమైంది.. ఆలోచించి నిర్ణయం తీసుకోండి

- నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణలు చేసే విషయంపై పార్లమెంట్‌లోచర్చ జరుగుతోంది.
- డీలిమిటేషన్.. రాజకీయ డిమానిటైజేషన్: శశిథరూర్
- లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై శుక్రవారం ఓటింగ్ జరగనుంది.
- నాలుగు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎన్నో రాజకీయాలు జరిగాయి.
- స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో వారికి ప్రాతినిధ్యం లేకపోవడం సరికాదు.
- ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా కీలక విజ్ఞప్తి చేశారు.



లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై శుక్రవారం ఓటింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా కీలక విజ్ఞప్తి చేశారు. కాసేపట్లో లోక్‌సభలో ఓటింగ్ జరగనుందని, అన్ని రాజకీయ పక్షాలూ తగిన పరిశీలన అనంతరం మహిళా రిజర్వేషన్‌కు అనుకూలంగా ఓటు వేయాలని కోరారు. "నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణలు చేసే విషయంపై పార్లమెంట్‌లోచర్చ జరుగుతోంది. నిన్నరాత్రి ఒంటిగంట వరకు చర్చ నడిచింది. బిల్లుల విషయంలో ఉన్న అపోహలను తొలగించేలా ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. నాలుగు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎన్నో రాజకీయాలు జరిగాయి. దేశ జనాభాలో సగ భాగంగా ఉన్నవారు తమ హక్కులను పొందడానికి సమయం ఆసన్నమైంది. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో వారికి ప్రాతినిధ్యం లేకపోవడం సరికాదు. కాసేపట్లో లోక్‌సభలో ఓటింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలకు నా విన్నపం ఒక్కటే. పూర్తి పరిశీలన తర్వాత మహిళా రిజర్వేషన్‌కు అనుకూలంగా నిర్ణయం తీసుకొని ఓటు వేయండి" అని ప్రధాని కోరారు.

## ట్రంప్ గాల్లో మేడలు కడుతున్నారు ఇరాన్

### మరో అబద్ధం: ఇరాన్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గాల్లో మేడలు కడుతున్నారని ఇరాన్ మీడియా వెక్కిరించింది. ఇరాన్‌తో ఒప్పందానికి సంబంధించి ఆయన చేసిన వ్యాఖ్యలపై సెటైర్లు వేసింది. ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. ఇరాన్‌తో త్వరలో ఓ ఒప్పందం కుదరనుందని తెలిపారు. దీంతో వారు మాకు ఉచితంగా చమురు, హర్మూజ్ జలసంధిని అందించనున్నారని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను ఇరాన్ ప్రభుత్వ మీడియా ఎగతాళి చేసింది. ట్రంప్ మాట్లాడుతున్న వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది. దీనికి 'అమెరికా అధ్యక్షుడు గాల్లో మేడలు కడుతున్నారు' అని పేర్కొంది. ఈ సందర్భంగా ట్రంప్ ఎక్కువగా ఊహించుకుని, తప్పులకు పాల్పడుతున్నారనే ఉద్దేశం వచ్చేలా ఒక సామెతను కూడా అది ప్రస్తావించింది.

### రేవంత్‌ది హైబ్రిడ్ ఫార్ములా కాదు.. అసదుద్దీన్ ఫార్ములా




దిల్లీ: దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గకుండా డీలిమిటేషన్ ప్రక్రియ జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కొత్త నాయకత్వానికి అవకాశం వస్తుందని ప్రతిపక్షాలు డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. "అన్ని రాష్ట్రాలకు సమానంగా సీట్ల పెంపు నిర్ణయం తీసుకుంటే.. తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయి. మహిళల రిజర్వేషన్లకు ఎంఐఎం వ్యతిరేకం. ఈ అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను కలిపింది ఎంఐఎం పార్టీయే.సిగ్గుచేటు" అని హరీశ్‌రావు మండిపడ్డారు.

## కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షం మహిళలను మోసగించింది

### కాంగ్రెస్ నేతృత్వంలోని పార్టీలు చేసిన ద్రోహాన్ని దేశం గుర్తుంచుకుంటుందని చంద్రబాబు పేర్కొన్నారు.

అమరావతి: కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షం మహిళలను మోసగించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. ఎక్స్ వేదికగా ఇండియా కూటమి వైఖరిని ఆయన తప్పు పట్టారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ట్వీట్‌ను సీఎం రీట్వీట్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షం మహిళా సాధికారత వైపు భారత్ వేయాల్సిన చరిత్రాత్మక అడుగును అడ్డుకుందని దుయ్యబట్టారు. ఇది కేవలం రాజకీయ పరమైన అడ్డంకి మాత్రమే కాదని.. సమాన హక్కులు, సముచిత ప్రాతినిధ్యం కోరుతున్న కోట్లాది మహిళలకు చేసిన ద్రోహమని అభిప్రాయపడ్డారు.



## కుప్పం కోర్టు ఉత్తర్వులను సస్పెండ్ చేసిన హైకోర్టు

సీఎం చంద్రబాబుపై పోస్టులు పెట్టిన కేసులో నిందితుడు, వైకాపా మీడియా విభాగం ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరిపై కుప్పం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసింది.




### పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఆందోళన



### టౌన్ ప్లానింగ్ అధికారులతో మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్



- టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.
- ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు అనుమతులపై సమీక్షించారు. టెలికాన్ఫరెన్స్‌లో మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
- అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు అర్హత ఉన్న అన్ని దరఖాస్తులను వెంటనే ఆమోదించాలని ఆదేశించారు.
- వెంటనే పెండింగ్ అప్లికేషన్లు క్లియర్ చేయాలని సూచించారు. లేఅవుట్ క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకునే గడువు ఈనెల 23తో ముగుస్తుందని తెలిపారు.

### ఉప్పల్ మెట్రో స్టేషన్‌కు బాంబు బెదిరింపు



ఉప్పల్ మెట్రోస్టేషన్‌లో బాంబు ఉన్నట్లు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి బెదిరించాడు. మెట్రోస్టేషన్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, అప్రమత్తమైన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. అయితే, అనుమానాస్పద వస్తువులేవీ కనిపించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. తనిఖీల్లో ఎలాంటి బాంబు గుర్తించలేదని పోలీసులు వెల్లడించారు.

## కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో రేవంత్, ఉత్తమ్ భేటీ



వానాకాలం యాసంగి పంట 30 లక్షల మెట్రిక్ టన్నుల పారా బాయిల్డ్ ధాన్యం సేకరించాలని కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. 2025-2026 యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్ర మంత్రికి రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ తెలిపారు. ప్రహ్లాద్ జోషితో సీఎం రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ సమావేశమయ్యారు. ధాన్యం సేకరణ, కేంద్ర ప్రభుత్వం వాటా సంబంధిత అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించారు.

# కాకినాడ ప్రజలకు సురక్షితమైన త్రాగునీటి అందిస్తున్నాం

– కమిషనర్ సత్యనారాయణ

గాయత్రి వార్తలు



నగర ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన త్రాగునీటిని అందించడంలో నగరపాలక సంస్థ కట్టుబడి ఉందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం నగరంలోని 36వ డివిజన్‌లో ఆయన కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ప్రాంతంలో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణతో పాటు త్రాగునీటి సరఫరా పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ నేరుగా ప్రజల ఇళ్లకు వెళ్లి, కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న త్రాగునీటి నాణ్యతను పరిశీలించారు. నీటి సాంద్రత, స్వచ్ఛత వంటి అంశాలను తనిఖీ చేస్తూ, నగరపాలక సంస్థ అందిస్తున్న నీరు సురక్షితమైందని ప్రజలకు వివరించారు. త్రాగునీటి విషయంలో ఎటువంటి సందేహాలు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు.అలాగే నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలపై కూడా కమిషనర్ దృష్టి సారించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ మాట్లాడుతూ కాకినాడను క్లిన్ సిటీగా తీర్చిదిద్దడం చేస్తున్న ప్రయత్నాలకు ప్రజలు కూడా సహకరించాలన్నారు ఈ పరిశీలన కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, ఇఇ కనకరావు, అర్జున్, డిఇలు ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మండవల్లిలో పోషణ పక్వాడ కార్యక్రమం

– 1000 రోజుల సంరక్షణపై అవగాహన

గాయత్రి వార్తలు



మండవల్లి లోని నాగేంద్ర స్వామి ఆలయంలో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిడిపిఓ దీప్తి మాట్లాడుతూ, గర్భధారణ నిర్ధారణ అయినప్పటి నుండి పిల్లవాడు రెండు సంవత్సరాలు పూర్తయ్యే వరకు ఉండే తొలి 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కాలంలో తల్లులు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం, జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. చిన్న వయసు నుంచే పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పెంపొందించాల్సిన అవసరాన్ని తెలియజేశారు.వీరా పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గా ప్రసాద్ పోషకాహారం ప్రాముఖ్యతపై మాట్లాడగా, వీణా కె. రమణ బాబు మాట్లాడుతూ పోషకాహారం వల్ల పిల్లల శారీరక, మానసిక అభివృద్ధి మెరుగుపడుతుందని, లోపపోషణ సమస్యను తగ్గించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ూచీవీలు, ఆశా కార్యకర్తలు, మహిళా పోలీసులు, మాజీ సర్పంచ్ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై తర్లుపాడు ఎస్సై బ్రహ్మానాయుడు మెరుపు దాడి.

-భారీగా నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు

గాయత్రి వార్తలు



జూదంతో జీవితాలను నాశనంచేసుకోవద్దు అని.తర్లుపాడు ఎస్సై బ్రహ్మానాయుడు. తెలిపారు మండలంలో అసాంఘిక కార్యక్రమాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు తర్లుపాడు మండలం పత్తేపురం గ్రామ పరిధిలో వ్యవసాయ పొలాల్లో జరుగుతున్న పేకాట శిబిరంపై ఎస్ఐ బి. బ్రహ్మానాయుడు మెరుపు దాడులు నిర్వహించారు.ఈ దాడిలో 7 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.1,24,700 నగదు, 3 మోటార్ సైకిళ్లు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనంచేసుకున్నారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మండలంలో జూదం వంటి అక్రమాలకు తావు ఇవ్వబోమని, ప్రజలు కూడా సహకరించాలని ఎస్ఐ హెచ్చరించారు.

# బాల్య వివాహాలను నిర్మూలించాలి

– బాల్యవివాహాలు చేసేవారిపై కేసులు నమోదు చేయాలి

– బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉన్న దేవాలయాలు, తదితర ప్రదేశాల వద్ద గట్టి నిఘా ఉంచాలి

– బాలికా విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

– బాల్య వివాహాలు నిర్మూలనపై అధికారులతో సమీక్షించి, గోడపత్రికలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి





గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం బాల్య వివాహాలు నిర్మూలనపై తీసుకోవలసిన చర్యలపై అధికారులతో సమీక్షించి, గోడపత్రికలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, నిర్మూలనకు సమాజం అంతా కలిసికట్టుగా పనిచేయ్యవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాల్యవివాహాలు బాలికలు ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. బాలికలకు విద్య అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మహిళలు పురుషులతో దేంట్లోనూ తక్కువ కాదని, ఉన్నత విద్యావంతురాలైన తరవాత తన కాళ్లపై తాను నిలబడిన తరవాత వివాహం చేయాలన్నారు. 18 సంవత్సరాలు లోపు బాలికలకు, 21 సంవత్సరాలు లోపు బాలురకు వివాహం చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి ఘటనలు గమనించిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ గోడపత్రికలు ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన పెంపొందించి, బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యమని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వారి భవిష్యత్తును సురక్షితంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. రాబోవు అక్షయ తృతీయ నాడు శుభకార్యాలకు చాలా శుభం జరుగునని మంచి లగ్నమని బాల్యవివాహాలు చేయడానికి అవకాశం ఎక్కువగా ఉందని వాటిని అరికట్టడానికి సంబంధిత శాఖలందరూ సమన్వయంతో నిశితంగా పరిశీలించి నిఘా ఉంచాలన్నారు. ప్రత్యేకించి దేవాలయాల వద్ద దేవాలయాలుకి అనుబంధంగా ఉన్న కళ్యాణ మండపాలలోనూ ఏ విధమైన బాల్య వివాహము జరగకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రీ సెల్వీ ఆదేశించారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల సంరక్షణ యూనిట్ మరియు క్రాఫ్ స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో అక్షయ తృతీయ నాడు బాల్యవివాహాలు జరగకుండా నిరోధించాలని ప్రతి ఒక్కరూ వారి వారి శాఖల పరిధిలో గ్రామస్థాయిలో మరియు కమ్యూనిటీ లెవెల్ లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేకించి 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు, ఇంటర్ విద్యార్థులు పట్ల వారి నడవడికల పట్ల నిఘా ఉంచాలని గ్రామస్థాయిలో అంగన్వాడీ కార్యకర్తలు ,స్కూల్ టీచర్లు , గ్రామ వెల్ఫేర్ సెక్రెటరీ , మహిళా సంరక్షణ కార్యదర్శులు తదితరులు సమన్వయంతో పనిచేయాలని తెలియజేశారు . జిల్లాలోని అన్ని శాఖల వారు వారి గ్రామస్థాయి అధికారుల వరకు సరైన దిశా నిర్దేశం చేసి జిల్లాలో ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, ఎక్కడైనా బాల్యవివాహం జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా ఎమర్జెన్సీ పోలీస్ నంబర్ 112 కు కాల్ చేసి వివరాలు తెలియజేయవచ్చన్నారు. దేవాదాయ ధర్మదాయ శాఖ వారు ప్రతి గుడిలోనూ బాల్యవివాహాలను నిరోధించటం, బాల్య వివాహంలో పాల్గొన్న , జరిపించిన విధించే శిక్షలు గురించి అవగాహన కల్పించే పోస్టర్లను ప్రదర్శించాలన్నారు. వివాహం కొరకు రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు వచ్చిన వెంటనే వధువు, వరుడు వయస్సు ధృవీకరణ సర్టిఫికెట్లకు స్కూల్ స్టడీ సర్టిఫికెట్ ని ప్రామాణికంగా తీసుకోవాలని ఆధార్ ప్రామాణికంగా తీసుకున్నప్పుడు వారి యొక్క స్కూల్ ఎన్రోల్మెంట్ డేట్ అఫ్ బర్త్ తో ధృవీకరించుకోవాలన్నారు. చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ పి శారద, డిఆర్డిఏ పీడీ విజయలక్ష్మి, డిఇఓ శ్రీమతి వెంకట లక్ష్మమ్మ , డీసీపీఓ సిహెచ్. సూర్యచక్రవేణి, ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ సిఐ యం.సుబ్బారావు; సిడిపిఓలు పద్మావతి, రాజశేఖర్, దీప్తి నోడల్ ఆఫీసర్ తులసి ఎండోమెంట్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ మరియు ద్వారకాతిరుమల అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, బ్రాహ్మణ ఐక్యవేదిక సభ్యులు మైలవరపు గురుశర్మ , వెంకటేశ్వర శాస్త్రి మరియు మ్యారేజ్ పెర్ఫార్మెన్స్ లైసెన్స్ హోల్డర్స్ నేతల రమేష్ బాబు , మ్యారేజ్ నిర్వహించు పాస్టర్స్, కాజాస్ – ముస్లిం మత పెద్దలు, క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వినోద్, డిసిపియు సిబ్బంది జయలక్ష్మి , రాజు, బాలస్వామి, రాజేష్, రాజకుమార్, మాధవి, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత

– ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు శుక్రవారం ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ సిబ్బంది సంక్షేమ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఫిర్యాదుల స్వీకరణ చేసిన ఎస్పీ

జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలలో పనిచేస్తున్న సివిల్ పోలీస్, ఏఆర్ సిబ్బంది,హోమ్ గార్డ్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ శాఖాపరమైన, వ్యక్తిగత సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించిన ఎస్పీ, వారి సమస్యలను ఓపికగా అడిగి తెలుసు కున్నారు. బదిలీలు, సెలవులు, ఆరోగ్య సమస్యలు ఇతర సర్వీస్ సంబంధిత అంశాలపై సిబ్బంది విన్నవించు కున్నారు.వచ్చిన వినతు లపై సత్వరమే స్పందించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయ అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసే సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని, వారి సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ యంత్రాగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు.

# బండారుపల్లిపై అక్రమ మద్యం కేసు కొట్టివేత

గాయత్రి వార్తలు



చిలకలూరిపేట : గత ప్రభుత్వ హయాంలో 2020 వ సంవత్సరంలో జరిగిన జడ్పిటీసీ ఎన్నికల సందర్భంగా నాదెండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణతో పాటుగా గట్టినేని రమేష్ (ఎండుగుంపాలెం) కుమారుడు గట్టినేని విజయ సాయి లపై నమోదైన అక్రమ మద్యం కేసును చిలకలూరిపేటలోని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం నేడు బుధవారం కొట్టివేసింది. మార్చి 12, 2020 న పార్టీ కార్యాలయం నుండి స్వగ్రామం ఎండుగుంపాలెం వెళుతున్న క్రమంలో పట్టణంలోని పాత సంత దగ్గర ఎన్నికల సందర్భంగా వాహనాలు తనిఖీ చేస్తున్న గస్తీ సిబ్బందికి గట్టినేని విజయ సాయి కారులో 83 క్వార్టర్ మద్యం సీసాలు ఉన్నట్లుగా, వాటిని తెలుగుదేశం పార్టీ నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ సమకూర్చినట్లుగా అభియోగాలు మోపుతూ నాటి పట్టణ ఎస్సై మొహమ్మద్ షఫీ ఇరువురిపై కేసు నమోదు చేశారు. అనంతరం గట్టినేని విజయ సాయిని కోర్టులో హాజరు పరుచగా న్యాయస్థానం అతని రిమాండును తిరస్కరించింది. దీంతో ఇరువురు అరెస్టు నుండి బయటపడ్డారు. కేసు విచారణ కొలిక్కి రావడంతో కేసును విచారించిన అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఐ. స్వాతి బండారుపల్లి సత్యనారాయణ, గట్టినేని విజయ సాయిలను నిరపరాధులుగా ప్రకటిస్తూ కేసును కొట్టివేశారు.

## కుట్రలు ఎప్పటికీ నిలబడవు : బండారుపల్లి

తనపై నాటి ప్రభుత్వం మోపిన కేసును న్యాయస్థానం నేడు కొట్టివేయడంపై స్పందించిన బండారుపల్లి సత్యనారాయణ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. రాజకీయ వేధింపుల్లో భాగంగానే నాటి పాలకులు తనపై అక్రమ మద్యం కేసు బనాయించి తన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయాలని చూశారని ఆయన ఆవేదన చెందారు. 2020 నాటి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున నాదెండ్ల జడ్పిటీసీ అభ్యర్థిగా తాను నామినేషన్ వేసినట్లు, తనకు మద్దతుగా గట్టినేని విజయ సాయి తండ్రి గట్టినేని రమేష్ నామినేషన్ వేసినట్లు వివరించారు. సదరు నామినేషన్లను ఉపసంహరించుకోవాలని, తమ పార్టీలోకి రావాలని ఆనాడు వైసీపీ ముఖ్య నేత ఒకరు తనకు ఫోను ద్వారా సూచించడంతో అందుకు తాను నిరాకరించానని, చావైనా బ్రతుకైనా తెలుగుదేశం పార్టీతోనేనని, ప్రత్తిపాటి పుల్లారావు నాయకత్వాన్ని వీడేది లేదని సదరు నేతకు తెగేసి చెప్పానని బండారుపల్లి వివరించారు. దీంతో ఆగ్రహించిన సదరు నేత తమ విద్యాసంస్థను మూసివేయిస్తానని తనపై బెదిరింపులకు పాల్పడినట్లు చెప్పారు. ఆ వెంటనే పట్టణంలోని ఓ హోటల్లో అల్పాహారం తింటున్న గట్టినేని విజయ సాయిని అక్రమంగా నిర్బంధించి, అతని కారులో మద్యం బాటిళ్ళు ఉన్నట్లు చిత్రీకరించి, మరుసటి రోజు అతనితో పాటు తనపై కూడా అక్రమ మద్యం కేసు బనాయించినట్లు ఆయన తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. చివరకు న్యాయస్థానం తీర్పుతో తమపై నమోదైన కేసు వీగిపోయిందని పేర్కొన్నారు. వైసీపీ నేతలు తనపై ఎన్ని వేధింపులు, అరాచకాలకు పాల్పడినా తెలుగుదేశం పార్టీని వీడలేదని, ప్రత్తిపాటి పుల్లారావు నాయకత్వాన్ని వదిలేది లేదని ఈ సందర్భంగా ఆయన తేల్చిచెప్పారు.

# పెద్దవాగు ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి నిర్లక్ష్యం

**- పునర్నిర్మాణానికి రూ.500 కోట్లు కేటాయించాలి.**

**- ప్రభుత్వానికి పట్టని విలీన(ముంపు) మండలాల గోడు.**

**- బీడుగా మారిన వేల ఎకరాల భూములు.**

**- నేటి పాదయాత్ర భవిష్యత్తు పోరాటాలకు పునాది.**

**- ప్రభుత్వాలకు పోరాటాలతో బుద్ధి చెబుతాం.**

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య హెచ్చరిక**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

వేలేరుపాడు : పెద్దవాగు ప్రాజెక్టు పునర్నిర్మాణానికి రూ.500 కోట్లు కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలోని అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లి సమీపంలో గల పెద్దవాగు ప్రాజెక్టు నుండి వేలేరుపాడు మండల తహసీల్దార్ కార్యాలయం వరకు 21 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రను పెద్దవాగు ప్రాజెక్టు వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. గుజ్జుల ఈశ్వరయ్యతో పాటు,జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, పాదయాత్రకు నేతృత్వం సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ చైతన్య,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, స్థానిక,జిల్లా, ఉభయ రాష్ట్రాల సిపిఐ బృందం పెద్దవాగు ప్రాజెక్టు పునర్నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ అగ్రభాగాన నిలిచి పాదయాత్రలో పాల్గొన్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఆద్యంతం పాదయాత్ర కొనసాగించారు.ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ వేలాది ఎకరాల పంటలు ఎండిపోతున్నా, వేలాది కుటుంబాలు దాహానికి అల్లాడిపోతున్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు నేరపూరిత నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దవాగు ప్రాజెక్టు నిర్మాణం కోసం 1970లో సిపిఐ పోరాటాలు ఆందోళనలు సాగించిన నేపథ్యంలో 1977లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టారని తెలిపారు.ప్రాజెక్టు నిర్మాణంతో 20వేల ఎకరాల భూమికి సాగునీరు,30 గ్రామాలకు తాగునీరు అందిస్తూ ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీరుస్తుందన్నారు.రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 7 మండలాలను ఆంధ్ర రాష్ట్రంలో కలుపుకున్న పాలకులకు వారి బాగోగులు చూసుకోవలసిన బాధ్యత లేదా అని ఈశ్వరయ్య ప్రశ్నించారు.2024 జూలైలో ఊహించని వరదరావడంతో గట్లు తెగి గండి పడిందన్నారు. వేలాది మంది ప్రజలు రైతులు నిరాశ్రయులు అయ్యారని, అప్పటినుండి ప్రజలు ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ప్రతినిధులు చుట్టూ తిరుగుతూ రెండు సంవత్సరాలుగా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజలు గగ్గోలు పెడుతున్నా కూటమి ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు.ఈ ప్రాంత ప్రజలు, గిరిజన కుటుంబాలు పెద్దవాగు ప్రాజెక్టుపై ఆధారపడి వ్యవసాయం చేస్తూ వేలాదిమంది వ్యవసాయ కూలీలకు ఉపాధి చూపిస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు.అలాంటి ప్రాజెక్టు ఆవశ్యకత తెలిసి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.పట్టెడన్నం పెట్టే ప్రాజెక్టు నుండి చుక్కనీరు రాక ఈ ప్రాంతంలో వేరే పని లేక మండల ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు తరచూ ప్రాజెక్టులు నిర్మాణానికి వేలకోట్లు కేటాయిస్తున్నానని కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని పెద్దవాగు ప్రాజెక్టు పునర్నిర్మాణంలో ఎందుకు మీన మేషాలు లెక్కిస్తున్నారని మండిపడ్డారు.2024 లో ప్రాజెక్టుకు గండిపడి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయని అయితే తాత్కాలిక మరమ్మతులు చేపట్టి చేతులు దులుపుకున్నారని ఎద్దేవా చేశారు.అయితే నేటికీ పూర్తిస్థాయిలో పునర్నిర్మాణానికి ప్రయత్నించకపోవడం దుర్మార్గం అన్నారు.గిరిజనులను ఉద్ధరిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు మొసలి కన్నీరు కారుస్తారని, అయితే ప్రాజెక్టు పరిధిలో ఉన్న గిరిజనుల, ప్రజల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఈ ఘటనతో వ్యక్తమవుతుందన్నారు.పాలకులు తక్షణం మేలుకోవాలని, ప్రాజెక్టు పునర్నిర్మాణం కోసం ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రిలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఇరువురు సమన్వయం చేసుకొని 82 శాతం ఆంధ్ర,18 శాతం తెలంగాణ ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతుల కష్టాలు తెలియని ప్రభుత్వాలకు కనువిప్పు



కలిగేలా భవిష్యత్తు పోరాటాల ద్వారా తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. పెద్దవాగు ప్రాజెక్టు పునర్ నిర్మించే వరకు ఈ ప్రాంత ప్రజలకు, రైతులకు భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని భరోసా కల్పించారు.సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ పెద్ద వాగు ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రంలో ఉండటం,దాని ఆయకట్టు ఆంధ్రలో ఉండటం వలన సమస్యను పరిష్కరించకుండా ఉభయ రాష్ట్రాల పాలకులు కాలయాప చేస్తున్నారని విమర్శించారు. వరదలకు వచ్చినప్పుడల్లా ఈ ప్రాంత ప్రజలు, రైతులు భయం గుప్పెట్లో బతుకులీడిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దవాగు ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో రెండు పంటలతో పచ్చగా కళకళలాడే భూములు ఎడారిని తలపిస్తున్నాయన్నారు. అధిక ఆయ కట్టు కలిగిన ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వంతో చర్చించి తక్షణం సమస్యను పరిష్కరించాలన్నారు.జీవనాధారం కోల్పోయి ఆంధ్రాలోని వేల కుటుంబాలు రోడ్డున పడకముందే ప్రాజెక్టును పునర్ నిర్మించాలని డిమాండ్ చేశారు.సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ పెద్దవాగు ప్రాజెక్ట్ ఈ ప్రాంత ప్రజలకు వరమని తెలిపారు.ప్రాజెక్టులో సిల్ట్ తీయని కారణంగా 2024 జూలై లో ప్రాజెక్టుకు గండి పడి ప్రజలకు, రైతులకు తీవ్ర నష్టం చేకూరిందన్నారు.తెలంగాణ ప్రభుత్వం రూ.3.కోట్ల 50 లక్షలు మరమ్మతులకు ఖర్చు చేసి చేతులు దులుపుకుందన్నారు.అయితే తూతూ మంత్రంగా మరమ్మతులు చేపట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. రూ.3 కోట్ల 50 లక్షల నిధులు దుర్వినియోగంపై తక్షణం పారదర్శకంగా, సమగ్రంగా విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తమ బతుకులు మారాలని గత్యంతరం లేని పరిస్థితులలో చావో రేవో తేల్చుకోవడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇకనైనా మేలుకొని ప్రాజెక్టును పునర్ నిర్మించాలని డిమాండ్ చేశారు.పాదయాత్రకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఊహించని వరదతో 2024 జూలైలో పెద్ద వాగు ప్రాజెక్టు గండిపడటం వలన కమ్మరిగూడెం, అల్లూరి నగర్, మేడేపల్లి,మద్ది గట్ల,పాత పూచి రాల,వసంతవాడ,ఉదయ్ నగర్ తదితరు అనేక గ్రామాలలో వరద బీభత్సం సృష్టించిందన్నారు.ఆయా గ్రామాలలోని ప్రజలు కట్టుబట్టలతో మిగిలారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత భారీ నష్టం జరిగినా కూటమి ప్రభుత్వం వారికి న్యాయం చేయలేదని విమర్శించారు. రెక్కల కష్టంపై కూడగట్టుకున్న సంపాదనను ఒక్కసారిగా వరద రూపంలో కొట్టుకుపోవడంతో ఆయా కుటుంబాలు ఆర్థికంగా చిన్న భిన్నం అయ్యాయని, వ్యవసాయ భూములలో ఇసుక మేటలు వేసి నేటికీ ఆయా భూములలో పంటలు పండే పరిస్థితి లేదన్నారు. పెద్దవాగు ప్రాజెక్టు తెగి సృష్టించిన వరద బీభత్సానికి వందల కుటుంబాలు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నా ప్రభుత్వాలు వారికి న్యాయం చేయకపోవడం దురదృష్టకరం అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ప్రాజెక్టు పునర్నిర్మాణం చేయడంతో పాటు నష్టపోయిన బాధితులకు పరిహారం ఇవ్వాలని లేకుంటే భవిష్యత్తులో తమ పోరాటాల ద్వారా ప్రభుత్వాలకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. పాదయాత్ర అనంతరం వేలేరుపాడు తహసీల్దార్ ఉదయ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ పాదయాత్రలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, సిపిఐ వేలేరుపాడు, కుక్కునూరు, జంగారెడ్డిగూడెం,ద్వారకాతిరుమల,మండల కార్యదర్శులు బాడిశ రాము, కొన్నే లక్ష్మయ్య, జంపన వెంకటరమణ రాజు,గోలిమే బాలయేసు, జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్టా ప్రసాద్,జిల్లా సమితి సభ్యులు కూరాకుల బాబురావు, సన్నేపల్లి సాయిబాబా భేతి కిషోర్ కొప్పుల నాగరాజు ,సిపిఐ అశ్వారావుపేట నియోజకవర్గ కార్యదర్శి సలీం, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏఐటియుసి నర్రాటి ప్రసాద్ నాయకులు బంధం నాగేశ్వరావు బంధం అర్జున్ మడివి కామయ్య బంధం రమాదేవి సోడే ప్రసాద్ గంగాల గంగరాజు కాకా ముత్యాలరావు మడకం విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# పేదలకు ప్రీతిపాత్రమైన అన్న క్యాంటీన్లు

**- ఆర్ఆర్ పేట అన్న క్యాంటీన్ ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు ఆశయ సాధనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న అన్న క్యాంటీన్లు పేదల కడుపు నింపుతూ వారికి ప్రీతిపాత్రంగా మారాయని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వ్యాఖ్యానించారు. ఏలూరు రామచంద్రరావు పేట సర్వీసు రిజర్వాయర్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను శుక్రవారం టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తనిఖీ చేశారు. అక్కడ భోంచేస్తున్న వారిని అడిగి వివరాలు సేకరించారు. ఆహార పదార్థాలు నాణ్యతగా ఉన్నది, లేనిది తెలుసుకున్నారు. అనంతరం కూటమి నాయకులు, ప్రజలతో కలిసి అన్న క్యాంటీన్ లో భోజనం చేశారు. ఆహార పదార్థాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఈ అన్న క్యాంటీన్ ను ఉదయం 450 మంది, మధ్యాహ్నం పూట 500 మంది, రాత్రి 200 మంది సద్వినియోగం చేసుకుంటున్నారని చెప్పారు. ఆహార పదార్థాల నాణ్యతను తెలుసుకునేందుకే తాను కూడా ఈరోజు అన్న క్యాంటీన్ తనిఖీ చేసి, భోజన పదార్థాలను స్వీకరించినట్లు చెప్పారు. ఇక్కడ సిబ్బంది యోగక్షేమాలను కూడా అడిగి తెలుసుకున్నానని, వారికి మూడు నెలలకు ఒకసారి జీతం ఇస్తున్నట్లు తన దృష్టికి తీసుకువచ్చారని, ఇకపై ప్రతినెల వారికి జీతం అందేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఆయన స్పష్టం చేశారు. పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ఎన్టీ రామారావు ఆశయాల సాధనకు కృషి చేస్తున్నామని, దానిలో భాగంగానే అన్న క్యాంటీన్లను సమర్ధవంతంగా ముందుకు తీసుకు వెళ్తున్నట్లు బడేటి చంటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ అక్కినేని రాజా, కార్పొరేటర్ కత్తెర రామ్మోహన్, డివిజన్ ఇంచార్జ్ పిల్లారి శెట్టి సంధ్యా సురేష్, టిడిపి నాయకులు ఈతకోట శ్రీనివాసరావు, ఆర్ ఎన్ ఆర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై అవగాహన

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్




కుక్కునూరు మండలకేంద్రంలో జరిగిన గర్భిణి స్త్రీల పోషక విలువలు, ఆరోగ్యంపై అవగాహన గురించి శుక్రవారం శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, రెవిన్యూ , మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.తహశీల్ధార్ రమేష్ బాబు,టిడిపి మండల అధ్యకులు ములిశెట్టి నాగు, జనసేన అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్,బిజెపి ధార్మిక శాఖ జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మణ చార్యులు, జనసేన నాయకులు గోపాల కృష్ణ, టిడిపి నాయకులు రమణ రాజు,పార్టీ నాయకులు,ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీల ఆరోగ్యం కుటుంబానికి మాత్రమే కాదు, సమాజానికి కూడా ఎంతో కీలకమని వైద్య నిపుణులు సూచించారు. సరైన జాగ్రత్తలు, సమయానుకూల వైద్య పరీక్షలు,ఆరోగ్యకర జీవనశైలి పాటించడం ద్వారా తల్లి-శిశు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. గర్భిణీ స్త్రీలు పాటించాల్సిన ముఖ్యమైన పద్ధతులు,ఆహారం, తీసుకోవాల్సిన ప్రోటీన్లు, విటమిన్లు, ఐరన్, కాల్షియం వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. పాలు, గుడ్లు, పండ్లు, ఆకుకూరలు తప్పనిసరిగా ఉండాలి.రెగ్యులర్ చెకప్‌లు చేయించుకోవాలి.ప్రతి నెల వైద్యుడిని సంప్రదించి శిశువు ఎదుగుదలపై పరీక్షలు చేయించుకోవడం అవసరం.తగినంత విశ్రాంతి రోజుకు కనీసం 7--8 గంటల నిద్ర అవసరం. ఒత్తిడిని తగ్గించడం చాలా ముఖ్యం. సురక్షిత వ్యాయామం : సీడిపిఓ అనంతలక్ష్మి డాక్టర్ సలహా మేరకు యోగా, వాకింగ్ వంటి తేలికపాటి వ్యాయామాలు చేయాలని సిడిపిఓ అనంతలక్ష్మి సూచించారు. ఆరోగ్య జాగ్రత్తలు హానికర అలవాట్లకు దూరంగా ఉండాలి.మద్యపానం, ధూమపానం పూర్తిగా నివారించాలని సూచించారు.జంక్ ఫుడ్ తగ్గించాలని అధికంగా ఫాస్ట్ ఫుడ్ తీసుకోవడం ఆరోగ్యానికి హానికరమని తెలిపారు.

**ఒత్తిడిపై నియంత్రణ :**

ఐకెపి ఏపిఎం భానుమతి, సూపర్ వైజర్ లక్ష్మి కుమారి

మానసిక ప్రశాంతత కోసం ధ్యానం, సంగీతం వింటూ ఉండాలని, తీవ్ర నొప్పులు, రక్తస్రావం, తల తిరగడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే

వైద్యుల సూచనలు తీసుకోవాలని ఐకేపి ఏపిఎం భానుమతి ,సూపర్ వైజర్ లక్ష్మి కుమారి తెలిపారు.వైద్యులు చెబుతున్నదేమిటంటే, గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యం సక్రమంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన శిశువు జన్మిస్తుందని,అందుకే సరైన ఆహారం, జాగ్రత్తలు,వైద్య పర్యవేక్షణ తప్పనిసరని తెలిపారు.ధార్మిక శాఖ జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్షణాచార్యులు మాట్లాడుతూ..గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన జీవితం అందించాలని ప్రధాన మంత్రి మోదీ ఉద్దేశ్యమని,కుటుంబ సభ్యులు కూడా వారికి మద్దతు ఇవ్వడం ఎంతో అవసరమని లక్ష్మణా చార్యులు సూచించారు.

# జాబ్ మేళాలో 107 మందికి ఉద్యోగాలు

**- అపాయింట్మెంట్ లెటర్లు అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**




గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం బర్రింకలపాడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళాను ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ జాబ్ మేళాలో మొత్తం 205 మంది అభ్యర్థులు పాల్గొనగా, వివిధ ప్రైవేట్ సంస్థలు నిర్వహించిన ఇంటర్వ్యూలలో 107 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా అపాయింట్మెంట్ లెటర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపికైన యువత ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. గ్రామీణ ప్రాంత యువతకు కూడా సమాన అవకాశాలు అందించాలనే ఉద్దేశంతో ఇలాంటి జాబ్ మేళాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.ప్రతి యువకుడు తన ప్రతిభను మెరుగుపరుచుకొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను యువత ఉపయోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఎమ్మార్వో వెంకటేశ్వరరావు, డిటి పెద్దరాజు, ఏపిఎం, ఏపిడి, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, బుచ్చిరాజు, నాలి శ్రీనివాస్, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి మద్ద తేజ, దుగ్గిన శ్రీనివాస్, చిర్రి కృష్ణయ్య, మన్నీడి సాయిబాబా, గురజాల వెంకటేశ్వరరావు, పదం వెంకటకృష్ణతో పాటు వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

**– వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాధరావు డిమాండ్**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

ప్రస్తుత వ్యవసాయ సీజన్లో మెట్ట ప్రాంతంలో ప్రాముఖ్య మైన పంట అయిన పొగాకు , మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని మచిలీపట్నం పార్లమెంటు పరిశీలకులు, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాధరావు డిమాండ్ చేశారు. ఏలూరు జిల్లాలోని చింతలపూడి, పోలవరం, గోపాలపురం నియోజకవర్గ ప్రాంతాలలో రైతులకు ప్రధానమైన, ప్రాముఖ్యమైన పంటైన పొగాకు ను ఈ ప్రాంతంలో వాణిజ్య పంటగా భావిస్తూ రైతులు పోటీపడి పండిస్తారని,సంవత్సరం వరకు ఏ పంట పండించకుండా ఈ పంటనే పండించే క్రమంలో రైతులు సంవత్సరం మొత్తం పొలమును ఖాళీగా ఉంచి సారవంతంగా తయారుచేస్తారని అన్నారు. గతంలో మాదిరి నేడు పొగాకు పంటకు గిట్టుబాటు ధర, మద్దతు ధర లేకపోవడం బాధాకరమైన విషయంగా భావిస్తున్నామన్నారు. గతంలో పొగకు కి మద్దతు ధర రూ. 295ల నుండి రూ.456ల వరకు ఉండేదని కానీ ప్రస్తుతం అదే లిపొగాకు ధర రూ.265లు పలకటం రైతులను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. రైతులు పండించిన పంట కు సరైన గిట్టుబాటు ధర రాకపోయినా ప్రస్తుత ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదని విమర్శించారు. వేలాది ఎకరాల్లో సుమారు 31 వేల హెక్టార్లు పొగాకు పంటను పండించి ఎండనక వాననక కష్టపడి రైతు పెట్టుబడి పూర్తిగా పెట్టి పూర్తిచేసిన పంటకు గిట్టుబాటు ధర రాకపోతే వారి యొక్క రెక్కల కష్టం వృధా అవుతుందని మరి ముఖ్యంగా రైతులు తీవ్రముగా నష్టపోతారని అప్పులు చేసి, బ్యాంకుల వద్ద లోన్ తీసుకుని ఈ ప్రాంతంలో వ్యవసాయం చేస్తారని అవసరమైతే వారి కుటుంబాల్లో ఉన్న బంగారాన్ని సైతం బ్యాంకుల వద్ద తాకట్టు పెట్టి ఆ వచ్చిన డబ్బుతో ఈ ప్రాంతంలో వ్యవసాయం చేస్తారని ఆయన అన్నారు. ప్రస్తుతం పొగాకు వేలం కేంద్రాలలో పంటకు 265 రూపాయలు కేటాయించిన ధరల్లో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. వెంటనే పొగాకు రూ.400లు కనీస మద్దతు ధరగా వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మార్కఫెడ్ ద్వారా పొగాకు రైతులు నష్టపోకుండా 200 కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి కేటాయించి మార్కెఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేయించారు. మరియు మొక్కజొన్న పంట మెట్ట ప్రాంతంలో అధిక దిగుబడి, అరకొర దిగుబడి గా అనగా సీడ్, కమర్షియల్ సీడ్ మొక్కజొన్న పంట పండిందని ( అతివృష్టి అనావృష్టి గా ), పండించిన రైతులు గిట్టుబాటు ధర లపై ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం మార్కెట్లో 1800 రూపాయలు పలుకుతుందని, జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో సుమారు 2700 పలికింది. నేడు మొక్కజొన్నకు సరైన ధర లేకపోవడంబట్టి నేటికీ పంట కలాల్లోనూ ప్రధాన రోడ్ల పైన ఇళ్ల వద్ద ఖాళీ స్థలాల వద్ద లాటు పెట్టి రైతులు ఉంచారు. నేటికీ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు లేకపోవడం బాధాకరం. నేడు మొక్కజొన్న కొనటానికి ప్రభుత్వ కేంద్రాలు ఏర్పాటు చేయాలని దళారులు



వద్ద రైతులు మోసపోకుండా చూడాలన్నారు. వెంటనే పొగాకు, మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు కల్పించాలన్నారు ప్రభుత్వం దీనిపై స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం మొద్దు నిద్ర ప్రదర్శిస్తే, రైతులను కూడగట్టి రైతులతో రైతుల పక్షాన గిట్టుబాటు ధర కల్పించడం కొరకు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# మాతా శిశు మరణాలు లేకుండా కృషిచెయ్యాలి

**– గర్భిణీలు ఆరోగ్య పరిరక్షణపై గైనకాలజిస్ట్ లు పీడియాట్రిషియన్స్ తో ఏఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ అందించాలి**

**– అవాంఛిత గర్భధారణ, కౌన్సిలింగు మరియు వైద్య సలహాలు కోసం 181 టోల్ ఫ్రీ నెంబరును మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.**

**– మాతా, శిశు మరణాలు నివారణపై అధికారులు, వైద్యులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

జిల్లాలో మాతా, శిశు మరణాలను పూర్తిగా నివారించేందుకు వైద్యులు, ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి, జీరోశాతం నమోదుకు కృషిచెయ్యాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం మాతా, శిశు మరణాలు నివారణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో అధికారులు, వైద్యులతో జిల్లా కలెక్టరు సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో జనవరి టూ మార్చి నెలల్లో 2 మాతృ మరణాలు, 43 శిశు మరణాలు సంభవించాయని, జరిగిన ప్రతీ మరణంపై సవివరమైన మెడికల్ ఆడిట్ జరగాలన్నారు. వీటిపై సమగ్ర విచారణ చేసి వైద్యసిబ్బంది కారణంగా మరణాలు సంభవించాయని తేలితే సదరు సిబ్బందిపై



చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. జిల్లాలో మాతా, శిశు మరణాలు నివారించడంలో భాగంగా గర్భిణీ స్త్రీలు ఆరోగ్య పరిరక్షణపై గైనకాలజిస్ట్ లు పీడియాట్రిషియన్స్ తో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు శిక్షణ అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు పరిధిలోని గర్భిణులకు దీర్ఘకాలిక వ్యాధులు, రక్తహీనత, డయాబెటిస్, బిపి, తదితర ఆరోగ్య పరీక్షలను ముందుగానే చేయించి, అందుకు తగిన విధంగా వైద్యసేవలు అందేలా చూడాలని అన్నారు. ప్రసవ సమయంలో తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉండేలా ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ముందునుండే గర్భిణీస్త్రీలు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ద తీసుకుని, వైద్యసేవలు, తగు జాగ్రత్తలను తెలియజేయ్యాలని అన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసుల్లో చివరివరకు వేచి చూడకుండా గర్భం దాల్చిన నాటి నుండే ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ గర్భవతి అయితే ఇబ్బంది ఉన్నప్పుడు వారికి ముందుగానే అవగాహన కలిగించాలని ఆదేశించారు. సుఖ ప్రసవాలకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని, పరిస్థితి జఠిలమైతే మాతా,శిశు సంరక్షణకు తప్పని పరిస్థితుల్లో రెండవ ప్రాధాన్యతగా సిజేరియన్ కి అనుమతిని యివ్వాలని అన్నారు. వైద్య సిబ్బంది రోగులకు సేవాభావంతో సేవలందించేలా అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని అన్నారు. పిల్లలు పుట్టినప్పుడు తల్లి పాలు ఇచ్చేవిధానం, ఆరోగ్యలక్షణాలు, తదితర విషయాలను బాలింతలకు అవగాహన కల్పించాలని జిల్లా ఐసిడియస్ పిడిని జిల్లా కలెక్టరు ఆదేశించారు. నెలలు నిండని ప్రసవం కేసులుపై వైద్యులు అధ్యయనం చెయ్యాలని అన్నారు. ఈ 3 నెలల్లో జిల్లాలో గత సంవత్సరం సంభవించిన 2 మాతృ మరణాలు, 43 శిశు మరణాలపై కేసులు వారీగా జిల్లా కలెక్టరు సంబంధిత వైద్యులతో సమీక్షించారు. అవాంఛిత గర్భధారణ, కౌన్సిలింగు వైద్యసలహా కోసం 181 టోల్ ఫ్రీ నెంబరును మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఐటిడిఏ పరిధిలో అయిదు మండలాలు ఉన్నాయని, అవాంఛిత గర్భధారణ, యువత డ్రగ్స్, మత్తు పదార్ధాలు బారిన పడకుండా, బాల్యవివాహాలను నిరోధించడానికి అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. జంగారెడ్డిగూడెం ఏఎస్పీ అధ్యక్షతన మండలానికి ఒకటి చొప్పున అయిదు అవగాహన సదస్సులు నిర్వహించాలని, ముందుగా తెలియచెయ్యాలని నేను గాని జిల్లా జాయింటు కలెక్టరు గాని తప్పక హాజరు అవుతామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.యు.శోభ, డిసిహెచ్ ఎస్ డా.బి.పాల్ సతీష్ కుమార్, ఐసిడిఎస్ పిడి పి.శారద, ప్రభుత్వ, ప్రవేటు ఆసుపత్రులు వైద్యులు, కమిటీ సభ్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాలకు చెల్లించిన సొమ్మును వెనక్కిస్తాం

**– ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టీకరణ.**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

ప్రజా దర్బార్ లో తెలియజేసిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. గత టిడిపి హయాంలో టిడ్కో గృహాల కోసం డబ్బులు కట్టినవారికి ఈ నెలలో ఆ సొమ్మును వెనక్కిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. అంతేకాకుండా వారికి మూడవ దశలో ఇళ్లు కూడా కేటాయిస్తామని ఆయన ప్రకటించారు. ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ఉదయం నుంచి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల సమస్యలను ఎమ్మెల్యే బడేటి చంటి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజా దర్బార్ లో భాగంగా అందిన ప్రతి అర్జీని సమూలంగా పరిశీలించి, తక్షణం సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఫోన్ ద్వారా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన రోజు నుండి ప్రతిరోజు ఏలూరులో ప్రజా దర్బార్ నిరంతరాయంగా కొనసాగుతోందని, ఎంతోమంది తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తూ దీనిలో అందిన సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజాదర్బార్ లో అధికంగా టిడ్కో గృహాలు, ఇంటి స్థలాలు, పెన్షన్లు ఇప్పించాలని ఎక్కువ మంది కోరుతున్నారన్నారు. టిడిపి హయాంలో టిడ్కో గృహాల కోసం పేదలు చెల్లించిన సొమ్మును ఈ నెలలో తిరిగి చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు. డీడీలు చెల్లించిన వారు తమ సమీప సచివాలయంలో ఆధార్ కార్డు, డిడి జిరాక్సులు అందజేస్తే ఈ నెలలో డబ్బులు వెనక్కి ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. వీరందరికీ మూడో దశలో ఇళ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే జూన్ నెలాఖరుకు టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేస్తామని ఎమ్మెల్యే బడేటి చంటి ప్రకటించారు. కొత్త పెన్షన్ల కోసం ఎవరు కంగారు పడవద్దని, అర్హులందరికీ పెన్షన్లు అందజేసి తీరుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ప్రతి



గురువారం పవర్ పేట క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక మెడికల్ క్యాంపును ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. వివిధ రకాలైన పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి 15 రోజులకు ఒకసారి పవర్ పేట క్యాంపు కార్యాలయంలో 40 రకాల ఆరోగ్య టెస్టులు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, డిప్యూటీ మేయర్ కర్రీ శ్రీనివాస్, ఏలూరు నగర టిడిపి కార్యదర్శి రెడ్డి నాగరాజు, నాయకులు బెల్లపుకొండ కిషోర్, పలువురు కార్పొరేటర్లు , క్లస్టర్ ఇంచార్జిలు, డివిజన్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్‌లో సందడి

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 17,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్





మునిసిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్‌లో సరస్వతి పూజ, వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు వి. హరినాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆశిక, నీలావతి, దిలీప్, లీలావతి, మోహన్ పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి ఉత్సాహాన్ని నింపారు.మొదట సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థుల అభ్యాసంలో మెరుగుదల సాధించాలని ప్రార్థించారు. అనంతరం వార్షికోత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా క్లాస్ టాపర్స్, అటెండెన్స్ టాపర్స్‌కు బహుమతులు ప్రదానం చేసి విద్యార్థులను ప్రోత్సహించారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు, చిన్న నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభకు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ప్రశంసలు కురిపించారు.

ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఇదే ఉత్సాహంతో చదువులోనూ, ఇతర రంగాల్లోనూ మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా ముగిసింది.

# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం

**– తెలుగుదేశం పార్టీ అండగా నిలిచింది**

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 17,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్



వెదుళ్ల చెరువు ఎస్టీ కాలనీకి చెందిన బండి రాణెమ్మ (భర్త: బండి వెంకటసుబ్బయ్య) ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించిన విషయం తెలిసిందే. మృతురాలు తెలుగుదేశం పార్టీ సభ్యురాలు కావడంతో, పార్టీ తరఫున అమలులో ఉన్న ప్రమాద బీమా పథకం ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేశారు.ఈ సహాయాన్ని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఆమె ప్రత్యేక చొరవతో ఈ ఆర్థిక సహాయం తక్షణమే అందేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్ రెడ్డి, మేకల రమేష్, వెంకటాద్రి యాదవ్, మధు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి అత్యవసర సమయంలో పార్టీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# వేలంపాడు జడ్‌పీ పాఠశాలలో భద్రతా అవగాహన




శ్రీకాళహస్తి, ఏప్రిల్ 17, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్

వేలంపాడు జడ్‌పీ హైస్కూల్‌లో 9వ బెటాలియన్ ᱨాణ=ఖీ సిబ్బంది పాఠశాల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాక్‌డ్రిల్‌ను నిర్వహించి విద్యార్థులకు అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.కమాండెంట్ ఈ.ఎస్. సాయి ప్రసాద్ మార్గదర్శకత్వంలో, అసిస్టెంట్ కమాండెంట్ బి. ఆనంద్ కన్నా పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. ఎంఆర్‌ఓ సుబ్బారావు, వీఆర్‌ఓ సుబ్బరాజు పాల్గొన్నారు. ᱨాణ=ఖీ ఆర్‌ఐ డి. వెంకటేశ్వరరావు సమన్వయంతో కార్యక్రమం నిర్వహించారు.అగ్నిప్రమాదాలు, వరదలు, భూకంపాలు వంటి పరిస్థితుల్లో ఎలా స్పందించాలో ప్రాయోగికంగా తెలియజేశారు. రక్షణ చర్యలు, ప్రథమ చికిత్స, సురక్షితంగా బయటకు వెళ్లే విధానంపై ప్రదర్శనలు ఇచ్చారు.ప్రధానోపాధ్యాయురాలు రేణుక, ఉపాధ్యాయులు ᱨాణ=ఖీ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.